కేటీఆర్‌ను కలిసిన మాజీ ఎమ్మెల్యే భగత్

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తో మాజీ ఎమ్మెల్యే నోముల భగత్, ట్రైకార్ మాజీ చైర్మన్ రాంచందర్‌నాయక్

హాలియా, జనవరి 29 : బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను నాగార్జున సాగర్ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్, ట్రైకార్ మాజీ చైర్మన్ ఇస్లావత్ రాంచందర్‌నాయక్ సోమవారం మర్యాద పూర్వకంగా కలిశారు. హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో కేటీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి ఈ నెల 31న నాగార్జున సాగర్‌లో జరిగే బీఆర్ఎస్ నియోజకవర్గ స్థాయి ముఖ్యనాయకుల సమావేశానికి రావాలని ఆహ్వానించారు. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సానుకూలంగా స్పందించినట్లు మాజీ ఎమ్మెల్యే భగత్ తెలిపారు. నాగార్జున సాగర్‌లో జరిగే సమావేశానికి బీఆర్ఎస్ నాయకులు హాజరు కావాలని ఆయన కోరారు.

జిల్లా కలెక్టర్‌ను కలిసిన నోముల భగత్

జిల్లా కలెక్టర్‌గా ఇటీవల బాధ్యతలు చేపట్టిన హరిచందనను సోమవారం మాజీ ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్ నల్లగొండలోని కలెక్టర్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. నాగార్జునసాగర్ నియోజకవర్గంలో ఉన్న పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్‌ను కోరినట్లు, అందుకు ఆమె సానుకూలంగా స్పందించినట్లు భగత్ తెలిపారు.

గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

● ఎమ్మెల్యే వేముల వీరేశం

నార్కట్‌పల్లి : సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే వీరేశం

నకిరేకల్, జనవరి 29 : గ్రామాలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. సోమవారం మండలంలోని తాటికల్, నర్సింహాపురం, మర్రూర్, మోదినిగూడెం, వల్లభాపురం గ్రామాల్లో ఎస్‌డీఎఫ్ నిధుల రూ.55 లక్షలతో నిర్మించనున్న గ్రామ పంచాయతీ భవనాలు, సీసీరోడ్లు, మురుగు కాల్వ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎస్‌డీఎఫ్ కింద ప్రతి నియోజకవర్గానికి ప్రభుత్వం రూ.10 కోట్లు మంజూరు చేసిందన్నారు. వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలను అమలు చేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ మాద ధనలక్ష్మీనగేశ్, ఎంపీడీఓ రమేశ్, ఎంఈఓ నాగయ్య, మండల ప్రత్యేకాధికారి ప్రభాకర్, సర్పంచులు పవన్‌రెడ్డి, స్వప్నా శ్యాంసుందర్, జయమ్మా యాదగిరి, ఎంపీటీసీలు శ్రీలతాకొండయ్య, వీరార్జున్‌రెడ్డి, కార్యదర్శులు పాల్గొన్నారు.

గ్రామాలను ఆదర్శంగా తీర్చిదిద్దుతాం

నార్కట్‌పల్లి : గ్రామాలను అభివృద్ధి చేసి అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చి దిద్దుతామని ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. సోమవారం మండలంలోని అక్కెనపల్లి, చిన్నతుమ్మలగూడెం, చిప్పలపల్లి, తొండల్‌వాయి, మాంద్ర, కొండపాకగూడెం, నార్కట్‌పల్లి, యడవల్లి, ఏపీ లింగోటం గ్రామాల్లో సీసీ రోడ్డు పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో నాయకులు బత్తుల ఉషయ్య, పాశం శ్రీనివాస్‌రెడ్డి, దూదిమెట్ల సత్తయ్య, సట్టు సత్తయ్య, వివిధ గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు.

బసిరెడ్డిపల్లెలో పంచాయతీ భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్సీ కోటిరెడ్డి, ఎమ్మెల్యే జయవీర్‌రెడ్డి

గ్రామపంచాయతీ భవనం ప్రారంభం

పెద్దవూర, జనవరి 29 : మండలంలోని బసిరెడ్డిపల్లె గ్రామంలో రూ. 20లక్షలతో నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని సోమవారం ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి, నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కోటిరెడ్డి మాట్లాడుతూ గ్రామ పంచాయతీల ద్వారానే ప్రజల సమస్యలు పరిష్కారమవుతాయని, 500 జనాభాగల తండాలను సైతం పంచాయతీలుగా ఏర్పాటు చేసిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌దే అన్నారు. ఎమ్మెల్యే జయవీర్‌రెడ్డి మాట్లాడుతూ అన్ని గ్రామ పంచాయతీల్లో పక్కా భవనాల నిర్మాణానికి కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు, ఎంపీపీ చెన్ను అనూరాధా సుందర్‌రెడ్డి, జడ్పీటీసీ అబ్బిడి కృష్ణారెడ్డి, వైస్ ఎంపీపీ గోనె వివేక్‌రావు, ఎంపీడీఓ లక్ష్మి, సర్పంచ్ నరాల కొండయ్య, జడ్పీ మాజీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తుమ్మలపల్లి చంద్ర శేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

పేదల అభ్యున్నతికి ప్రభుత్వం పెద్దపీట

పీఏపల్లిలో గ్రామపంచాయతీ భవన శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే బాలూనాయక్

● ఎమ్మెల్యే బాలూనాయక్

పెద్దఅడిశర్లపల్లి, జనవరి 29 : రాష్ట్రంలోని పేదల అభ్యున్నతికి ప్రభుత్వం పెద్దపీట వేస్తున్నదని దేవరకొండ ఎమ్మెల్యే బాలూనాయక్ అన్నారు. సోమవారం మండలంలోని పీఏపల్లి, దుగ్యాల, అజ్మాపురం గ్రామాల్లో నిర్మించిన పంచాయతీ భవనాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల్లో భాగంగా అరుగ్యారంటీలను 100 రోజుల్లో అమలు చేస్తామన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ వంగాల ప్రతాప్‌రెడ్డి, జడ్పీటీసీ అల్గుబెల్లి శోభారాణి, పీఏసీఎస్ చైర్మన్ వల్లపురెడ్డి, సర్పంచులు నర్రావుల జయమ్మ, ఆదిరాల నాగేశ్, గొర్ల సైదమ్మ, నాయకులు ఏవీ రెడ్డి, ఎల్లయ్య, కుక్కల గోవర్ధన్‌రెడ్డి, సత్యనారాయణరెడ్డి పాల్గొన్నారు.

మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి

దేవరకొండ : మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే నేనావత్ బాలూనాయక్ అన్నారు. సోమవారం మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహ అధ్యక్షతను జరిగిన మున్సిపల్ ప్రత్యేక సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సమావేశం మున్సిపల్ వైస్ చైర్మన్ ఎండీ రహత్ అలీ, కమిషనర్ వెంకటయ్య, మేనేజర్ ప్రశాంత్, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

కొండమల్లేపల్లి : మున్నూరు కాపులకు ప్రత్యేక ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటుకు కృషి చేయాలని ఎమ్మెల్యేకు సంఘం సభ్యులు వినతిపత్రం అందించారు. సభ్యులు పెద్ది శెట్టి సుధాకర్, వసంత్‌కుమార్, శ్రీను, పగడమర్రి బలరాం, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

పద్మశ్రీ సమ్మయ్యకు సన్మానం

సమ్మయ్యను సన్మానిస్తున్న బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్, లింగంగౌడ్

మిర్యాలగూడ, జనవరి 29: చిందు, యక్షగాన కళాకారుడు గడ్డం సమ్మయ్యకు కేంద్రం ప్రభుత్వం పద్మశ్రీ ప్రకటించడం హర్షణీయమని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ అన్నారు. సోమవారం సమ్మయ్యను ఆయన స్వగ్రామమైన జనగామ జిల్లా దేవరుప్పుల మండలం అప్పిరెడ్డిపల్లి గ్రామంలో సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్‌తో కలిసి సన్మానించారు. కార్యక్రమంలో అంతరించి పోతున్న చిందు యక్షగానానికి జీవం పోస్తున్న సమ్మయ్య కుటుంబాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

బాధితులకు సత్వర న్యాయం అందాలి

● ఎస్పీ చందనాదీప్తి

బాధితులతో మాట్లాడుతున్న ఎస్పీ చందనాదీప్తి

నీలగిరి, జనవరి 29 : పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ చందనాదీప్తి అధికారులను ఆదేశించారు. సోమవారం నిర్వహించిన పోలీస్ గ్రీవెన్స్‌లో ఆమె పాల్గొని బాధితుల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. జిల్లా వ్యాప్తంగా 30 ఫిర్యాదులు రాగా సంబంధిత పోలీస్ స్టేషన్లకు పంపించి బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు. ప్రజలకు పోలీస్ అధికారులు అందుబాటులో ఉండాలని సూచించారు. భూ సమస్యలను కోర్టు ద్వారానే పరిష్కారం చూపాలని పోలీసులు ఈ కేసుల్లో తలదూర్చితే చర్యలు తప్పవని ఆమె హెచ్చరించారు.

తైక్వాండో క్రీడాకారులకు కలెక్టర్ అభినందన

తైక్వాండో క్రీడాకారులను అభినందిస్తున్న కలెక్టర్ దాసరి హరిచందన

నల్లగొండ రూరల్, జనవరి 29 : వచ్చే నెల 2 నుంచి 4 వరకు తైక్వాండో ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో జరుగనున్న జాతీయ తైక్వాండో పోటీల్లో పాల్గొననున్న జిల్లా క్రీడాకారులను సోమవారం కలెక్టర్ దాసరి హరిచందన అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా తైక్వాండో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి యూనుస్ కమాల్ మాట్లాడుతూ ఈ నెల 24న హైదరాబాద్‌లో జరిగిన రాష్ట్ర స్థాయి తైక్వాండో పోటీల్లో జిల్లాకు చెందిన 9 మంది క్రీడాకారులు బంగారు పతకాలు సాధించి జాతీయ స్థాయికి ఎంపికైనట్లు తెలిపారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్, జిల్లా క్రీడల, యువజన అధికారి మక్బూల్ ఆహ్మద్, తైక్వాండో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఎ.ప్రవీణ్, కోశాధికారి ప్రణీత్, క్రీడాకారులు పాల్గొన్నారు.

సర్వాయి పాపన్న విగ్రహ ప్రతిష్ఠకు భూమి పూజ

సర్వాయి పాపన్న విగ్రహ పతిష్ఠకు భూమిపూజ నిర్వహిస్తున్న ఎంపీపీ దూదిపాల రేఖ, గౌడ సంఘం సభ్యులు

కొండమల్లేపల్లి, జనవరి 29 : మండలంలోని చిన్నఅడిశర్లపల్లి గ్రామంలోని పెండ్లిపాకల ఎక్స్ రోడ్డు వద్ద సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్, బొమ్మగాని ధర్మభిక్షంగౌడ్ విగ్రహాల ఏర్పాటుకు గౌడ సంఘం నాయకులు సోమవారం భూమిపూజ నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ దూదిపాల రేఖాశ్రీధర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ దూదిపాల వేణుధర్‌రెడ్డి, ఎస్ఐ వీరబాబు, గౌడ,గీత సంఘాల సమన్వయ కమిటీ జిల్లా చైర్మన్ చింతపల్లి శ్రీనివాస్‌గౌడ్, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు కడారి అంజయ్య, మండలాధ్యక్షుడు రమావత్ దస్రూనాయక్, సర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు కుంభం శ్రీనివాస్‌గౌడ్, సర్పంచ్ గడ్డం శ్రీరాములు, నాయకులు మేకల శ్రీనివాస్ యాదవ్, ఇంద్రకంటి ఈదయ్య గౌడ్, కుంభం బాలచందర్‌గౌడ్, ఇమ్మడి అంజయ్య పాల్గొన్నారు.

యువత క్రీడల్లో రాణించాలి

● మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్

క్రికెట్ పోటీల్లో విజేతలకు బహుమతులు అందిస్తున్న మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్

మిర్యాలగూడటౌన్, జనవరి 29: యువత క్రీడల్లో రాణించి జిల్లాకు పేరు తేవాలని మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ సూచించారు. గాంధీనగర్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన సూరె కోటేశ్వర్‌రావు మెమోరియల్ క్రికెట్ పోటీల్లో విజేతలకు సోమవారం మున్సిపల్ చైర్మన్ బహుమతులు అందించారు. ఈ పోటీల్లో 10 జట్లు పాల్గొనగా తాళ్లగడ్డ జట్టు ప్రథమ, గాంధీనగర్ జట్టు ద్వితీయ బహుమతి గెలుచుకుంది. కార్యక్రమంలో సోమసుందరం, సరాబు జగదీశ్, కౌన్సిలర్ మధు, ఆర్గనైజర్స్ వేణు, నాగరాజు, సైదులు, వెంకట్, వినోద్ పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

గుర్రంపోడు, జనవరి 29 : మండలంలోని కొప్పోలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1999-2000 సంవత్సరంలో పదో తరగతి చదివిన విద్యార్థులు సోమవారం దర్వేశిపురంలో ఆత్మీయ సమ్మేళనం జరుపుకొన్నారు. తమకు చదువు చెప్పిన ఉపాధ్యాయులను సత్కరించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ప్రవీణ్, హరిబాబు, శేఖర్, దయానంద్, విజయ్, రాధ, శ్రీదేవి, వెంకటయ్య, పరమేశ్, రమణ పాల్గొన్నారు.

నేడు మున్సిపల్ సర్వసభ్య సమావేశం

నీలగిరి, జనవరి 29 : నల్లగొండ మున్సిపల్ సర్వసభ్య సమావేశాన్ని ఇన్‌చార్జి చైర్మన్ అబ్బగోని రమేశ్ అధ్యక్షతన మంగళవారం నిర్వహించనున్నట్లు ఇన్‌చార్జి కమిషనర్ ఎన్.రవి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. సభ్యులు సకాలంలో, అధికారులు పూర్తి సమాచారంతో హాజరు కావాలని కోరారు.

నల్లగొండ రూరల్ ఎస్ఐగా శివకుమార్

ఎస్ఐ శివకుమార్

నీలగిరి : నల్లగొండ రూరల్ ఎస్ఐగా జి. శివకుమార్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. రూరల్ ఎస్ఐగా ఉన్న కంచర్ల భాస్కర్‌రెడ్డి రాచకొండ కమిషనరేట్‌కు బదిలీ కాగా ఆయన స్థానంలో వన్‌టౌన్‌లో పనిచేస్తున్న శివకుమార్‌ను నియమించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తానన్నారు.

నార్కట్‌పల్లి ఎస్ఐగా అంతిరెడ్డి బాధ్యతల స్వీకరణ

నార్కట్‌పల్లి/చిట్యాల: జనవరి 29 : నార్కట్‌పల్లి ఎస్ఐగా అంతిరెడ్డి సోమవారం బాధ్యతలు చేపట్టారు. నల్లగొండ వీఆర్‌లో ఉన్న ఆయన బదిలీపై ఇక్కడికి వచ్చారు. గతంలో నార్కట్‌పల్లి ఎస్ఐగా పని చేసిన సైదాబాబు చిట్యాలకు బదిలీ అయ్యారు. ఇప్పటి వరకు చిట్యాలలో పని చేసిన ఇరుగు రవిని అధికారులు వీఆర్‌కు బదిలీ చేశారు.

16న దేశవ్యాప్త సమ్మె

మిర్యాలగూడ రూరల్, జనవరి 29 : కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు, కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా ఫిబ్రవరి 16న దేశ వ్యాప్తంగా గ్రామీణ బంద్ నిర్వహించనున్నట్లు ఏఐటీయూసీ(అఖిల భారత కార్మిక సంఘం) రాష్ట్ర గౌరవాధ్యక్షుడు నర్ర ప్రతాప్ తెలిపారు. సోమవారం మండలంలోని యాద్గార్‌పల్లిలో నిర్వహించిన సంఘం జిల్లా జనరల్ బాడీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పంటలకు మద్దతు ధర, రుణమాఫీ, విద్యుత్ సవరణ బిల్లు ఉపసంహరణ వంటి వాటిపై రైతు ఉద్యమ సమయంలో లిఖిత పూర్వకంగా హామీలిచ్చిన ప్రధాని మోదీ ప్రస్తుతం వాటిని అమలు చేయడం లేదన్నారు. హామీలు అమలు కోసం చేపట్టే గ్రామీణ బంద్‌ను విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో నాయకులు వస్కుల మట్టయ్య, మోహన్ నాయక్, మల్లయ్య, లచ్చయ్య, వీరయ్య పాల్గొన్నారు.

పార్లమెంట్ ముట్టడిని విజయవంతం చేయాలి

● బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు యాదగిరి

చలో ఢిల్లీ కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న బీసీ సంక్షేమ సంఘం ప్రతినిధులు

నల్లగొండ రూరల్, జనవరి 29 : పార్లమెంట్‌లో బీసీ బిల్లు ప్రవేశపెట్టి చట్టసభల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ వచ్చేనెల 5, 6 తేదీల్లో నిర్వహించనున్న పార్లమెంట్ ముట్టడిని విజయవంతం చేయాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు మిరియాల యాదగిరి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను సోమవారం గడియారం సెంటర్‌లోని జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద ఆవిష్కరించి మాట్లాడారు. జనగణలో కులగణను చేపట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు దుడుకు లక్ష్మీనారాయణ, నాయకులు వంగూరు నారాయణ, మునాస్ ప్రసన్న, వేణు, సింగం లక్ష్మి, పద్మ, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, తిరుపతయ్య, గంజి రాజేందర్, నాగరాజు పాల్గొన్నారు.

నేడు కట్టంగూర్ మండలంలో ఎమ్మెల్యే వీరేశం పర్యటన

కట్టంగూర్, జనవరి 29 : ఎమ్మెల్యే వేముల వీరేశం మంగళవారం మండలంలోని పలు గ్రామాల్లో పర్యటించనున్నట్లు కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు పెద్ది సుక్కయ్య సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇస్కాయిల్‌పల్లి, ముత్యాలమ్మ గూడెం, పరడ, పందనపల్లి, ఈదులూరు, మునుకుంట్ల, బొల్లెపల్లి, కట్టంగూర్, అయిటిపాములలో పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేయనున్నట్లు పేర్కొన్నారు.

వర్మీ కంపోస్ట్ తయారీపై శిక్షణ

త్రిపురారం, జనవరి 29: మండలంలోని కంపాసాగర్ కేవీకేలో ఎస్సీ ఉప ప్రణాళికలో భాగంగా వర్మీ కంపోస్ట్ ఎరువుల తయారీపై రైతులకు అందించే మూడు రోజుల శిక్షణను సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కేవీకే ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్. శ్రీనివాస్‌రావు మాట్లాడుతూ వ్యవసాయంలో వర్మీ కంపోస్ట్ ఎరువును వినియోగించడం ద్వారా అధిక దిగుబడి పొందవచ్చన్నారు. అనంతరం ఎరువు తయారీపై వివరించారు. కార్యక్రమంలో శాస్త్రవేత్తలు డాక్టర్ కె.చంద్రశేఖర్, రాములమ్మ, 50 మంది రైతులు పాల్గొన్నారు.

చెర్వుగట్టుపై వృద్ధుడి మృతి

నార్కట్‌పల్లి, జనవరి 29 : మండలం లోని చెర్వుగట్టుపై ఎల్లమ్మ ఆలయ సమీపంలో సోమవారం గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందాడు. ఎస్ఐ అంతిరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం. సుమారు 60 నుంచి 65 సంవత్సరాల వయసున్న వ్యక్తి ఆలయం సమీపంలో మృతి చెంది ఉండగా ఆలయ అధికారులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. ఆలయ జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్‌రెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

ముత్యాలికి మాజీ ఎమ్మెల్యే నివాళి

ముత్యాలి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే రవీంద్రకుమార్

చందంపేట, జనవరి 29 : మండలంలోని తెల్దేవర్‌పల్లి గ్రామానికి చెందిన ఎల్ఐసీ డీఈఓ లిమ్యానాయక్ తల్లి వాంకుణావత్ ముత్యాలి ఇటీవల మృతి చెందింది. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ సోమవారం గ్రామానికి వెళ్లి ముత్యాలి చిత్రపటానికి నివాళులర్పించారు. ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట నాయకులు బోయపల్లి శ్రీనివాస్‌గౌడ్, రమావత్ మోహన్ కృష్ణ, సర్పంచ్ సబావత్ పాపానాయక్, తరి గోవర్ధన్, నేనావత్ చంద్రబాబు ఉన్నారు.

పారదర్శకంగా ఉపాధిహామీ పనులు చేపట్టాలి

ఉపాధిహామీ ఓపెన్‌ఫోరంలో పాల్గొన్న అధికారులు, ప్రజాప్రతినిధులు

● అదనపు డీఆర్‌డీఓ అనిల్

మిర్యాలగూడ రూరల్, జనవరి 29 : ఉపాధిహామీ పథకం కింద చేపట్టే పనుల్లో పారదర్శకత పాటించాలని అదనపు డీఆర్‌డీఓ అనిల్ సూచించారు. సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ నూకల సరళాహన్మంతరెడ్డి అధ్యక్షతన జరిగిన జాతీయ ఉపాధిహామీ ఓపెన్ ఫోరం సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పనుల వివరాలు, కేటాయించిన నిధులు ఎప్పటికప్పుడు రికార్డు చేయాలన్నారు. అనంతరం మండలంలోని 46 గ్రామ పంచాయతీల్లో చేపట్టిన ఉపాధి పనుల తనిఖీ నివేదికను పంచాయతీ కార్యదర్శులు సభముందు ఉంచారు. వీటిపై ఎలాంటి అభ్యంతరాలు రాకపోవడంతో ఆమోదించారు. సమావేశంలో ఎంపీడీఓ గార్లపాటి జ్యోతిలక్ష్మి, డీపీఓ వేణుగోపాల్‌రావు, అంబుడ్స్‌మన్ గోరి, ఏపీఓ గౌతమి, ఏపీఓ మాచర్ల కళావతి, సోషల్ అడిట్, ఉపాధిహామీ సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

కట్టంగూర్, జనవరి 29 : మండల కేంద్రానికి చెందిన దొరేపల్లి మల్లికార్జున్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు. విషయం తెలుసుకున్న అతడితో కలిసి పదో తరగతి చదువుకున్న స్నేహితులు సోమవారం మల్లికార్జున్‌ను పరామర్శించి రూ.34వేలు అందించారు. కార్యక్రమంలో పోగుల నరేశ్, దార పాండయ్య, కమ్మల నాగరాజు, మేడి మల్లికార్జున్, పలస నాగరాజు, సైదులు, శివప్రియన్, పేర్ల సైదులు, నిర్మల, మాధవి, రేణుక. అమరావతి పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

● జిల్లా మలేరియా నియంత్రణ అధికారి దుర్గయ్య

మిర్యాలగూడ రూరల్, జనవరి 30 : పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే వ్యాధులు దరిచేరవని జిల్లా మలేరియా అధికారి రుద్రాక్షి దుర్గయ్య అన్నారు. మండలంలోని గూడూరులో సోమవారం ఆలగడప మీహెచ్‌సీ ఆధ్వర్యంలో నిర్వహించిన వైద్య శిబిరాన్ని ఆయన సందర్శించారు. మన ఇంటిచుట్టూ నీరు నిల్వ ఉంటే దోమలు పెరిగి మనం వ్యాధుల బారిన పడతామన్నారు. హైస్ట్ క్యాంపులో 95 మందిని వైద్యాధికారి మోహిద్ అధ్వర్యంలో పరీక్షలు నిర్వహించారు. 54 మందికి రక్త పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ నూకపంగు విక్టోరియా, వైద్యసిబ్బంది ప్రభాకర్, వాసుదేవరెడ్డి, వెంగల్‌రావు, వీరయ్య, అరుణ, అరుణ్, వినోద, సౌమ్య, రూపసి, శిరీష పాల్గొన్నారు.

జాతీయ వాలీబాల్ పోటీలకు ఆదర్శ పాఠశాల విద్యార్థి

పేర్ల తరుణ్

నిడమనూరు, జనవరి 29 : మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో ఇంటర్ సెకండియర్ చదువుతున్న పేర్ల తరుణ్ జాతీయ వాలీబాల్ పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ లోగిశెట్టి రంజిత తెలిపారు. ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన సెలక్షన్స్‌లో పాల్గొన్న తరుణ్ ఉత్తమ ప్రదర్శన నిర్వహించి జాతీయ స్థాయికి ఎంపికైనట్లు పేర్కొన్నారు. వచ్చేనెల 5 నుంచి 20 వరకు ఢిల్లీలో జరిగే సీనియర్ వాలీబాల్ పోటీల్లో తరుణ్ మన రాష్ట్రం తరుపున ఆడనున్నట్లు తెలిపారు. విద్యార్థి తరుణ్‌ను ప్రిన్సిపాల్‌తో పాటు పీడీ బెజవాడ గిరి వరప్రసాద్, అధ్యాపకులు, తల్లిదండ్రులు అభినందించారు.

నేడు నేరేడుగొమ్ము పంచాయతీ భవనం ప్రారంభం

నేరేడుగొమ్ము(చందంపేట), జనవరి 29 : మండల కేంద్రంలో నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని మంగళవారం దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలూనాయక్ ప్రారంభించనున్నట్లు కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు లోకసాని కృష్ణ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. అనంతరం చందంపేటలో జరిగే సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే పాల్గొంటారని పేర్కొన్నారు.

'ఓటు నమోదు చేసుకోవాలి'

శాలిగౌరారం, జనవరి 29 : పట్టభద్రులు ఎమ్మెల్సీ ఓటరుగా నమోదు చేసుకోవాలని యూత్ కాంగ్రెస్ మండలాధ్యక్షుడు పాకాల సతీశ్ కోరారు. సోమవారం విలేకరులతో మాట్లాడారు. నవంబర్ 1, 2023 నాటికి డిగ్రీలో ఉత్తీర్ణులైన వారు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

CHANGE OF NAME
My Son, KETHAVATH JESWITH NAIK S/O KETHAVATH JEEVAN SINGH and DHANAVATH NAVYA SRI(Mother), Age: 07 years, Student, Shall henceforth be known as KETHAVATH JESWITH RATHOD S/O KETHAVATH JEEVAN SINGH, DHANAVATH NAVYA SRI.F

CHANGE OF NAME
★I, KATHI NAGIREDDY, R/o. H.No. 1-4-124, Edga Road, Suryapet, Telangana-508 213, that I Changed My Name as KATTI NAGI REDDY, Son of Katti Narsi Reddy.
NT-311504

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన లతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్రయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

WANTED
★హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. 9640468899 / 9640258899.
NT-319424-All

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం...
మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
5% GST అదనం
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం,
గ్రా॥ చర్లపల్లి, మం॥